https://teluguislam.net

# ఉపవాస స్థితిలో ధర్మసమ్మతం కాని పనులు

**91వ అంశం:** ఒకర్ని పరోక్షంగా నిందించటం, అబద్ధం చెప్పటం, తిట్టడం, కొట్లాటలు పెట్టుకోవటం ఎట్టి పరిస్థితుల్లోనూ ధర్మసమ్మతం కావు. ఉపవాస స్థితిలోనయితే ఈ పనులు ఇంకా చెడ్డవిగా పరిగణించబడతాయి.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (مَنْ لَمْ يَدَعْ قَوْلَ الزُّوْرِ وَالْعَمَلَ بِهِ فَلَيْسَ لِلّٰهِ حَاجَةٌ فِي أَنْ يَدَعَ طَعَامَهُ وَشَرَابَهُ) رواه البخاري[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఎవరయినా (ఉపవాసముండి కూడా) అబద్ధం చెప్పటం, దాన్ని ఆచరించటం వదలిపెట్టకపోతే అలాంటి వారు అన్న పానీయాలు మానుకొని ఉండటం పట్ల దేవునికి ఎలాంటి ఆసక్తి ఉండదు. (బుఖారీ)[1]

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (الصِّيَامُ جُنَّةٌ وَإِذَا كَانَ يَوْمُ صَوْمِ أَحَدِكُمْ فَلَا يَرْفُثْ وَلَا يَصْخَبْ فَإِنْ سَابَّهُ أَحَدٌ أَوْ قَاتَلَهُ فَلْيَقُلْ إِنِّي امْرُءٌ صَائِمٌ) رواه البخاري[2]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు: ఉపవాసం డాలు వంటిది. కనుక మీలో ఎవరైనా ఉపవాసముంటే ఆ రోజువారు అశ్లీలపు మాటలు మాట్లాడరాదు. గలాటా చేయరాదు. ఎవరయినా తమను తిడితే లేక తమతో పోట్లాటకు దిగితే తాము ఉపవాసంలో ఉన్నామని వారితో చెప్పేయాలి. (బుఖారీ)[2]

**92వ అంశం :** ఉపవాస స్థితిలో దుర్భాషలాడరాదు, అజ్ఞానంతో కూడిన మాటలకు, పనులకు పాల్పడరాదు

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (لَيْسَ الصِّيَامُ مِنَ الْأَكْلِ وَالشُّرْبِ إِنَّمَا الصِّيَامُ مِنَ اللَّغْوِ وَالرَّفَثِ فَإِنْ سَابَّكَ أَحَدٌ أَوْ جَهِلَ عَلَيْكَ فَلْتَقُلْ إِنِّي صَائِمٌ إِنِّي صَائِمٌ) رواه ابن خزيمة[1] (صحيح)

---

1) జుబైదీగారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 925వ హదీసు
2) ఉపవాస ప్రకరణం

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఈ విధంగా ప్రవచించారు : కేవలం అన్నపానీయాలకు దూరంగా ఉండటమే ఉపవాసం కాదు. వ్యర్థమైన, అశ్లీల పనులకు దూరంగా ఉండటమే అసలు ఉపవాసం. కనుక ఎవరయినా ఉపవాసిని తిడితే లేక అజ్ఞానంగా ప్రవర్తిస్తే తాను ఉపవాసమున్నాననీ (మీ పోట్లాటకు జవాబు చెప్పలేనని) అతను వారితో చెప్పేయాలి. (ఇబ్నె ఖుజైమా-సహీహ్)[1]

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ : لَا تُسَابَّ وَأَنْتَ صَائِمٌ فَإِنْ سَابَّكَ أَحَدٌ فَقُلْ إِنِّي صَائِمٌ وَإِنْ كُنْتَ قَائِمًا فَاجْلِسْ رواه ابن خزيمة[2] (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : ఉపవాస స్థితిలో మీరు ఎవరినీ తిట్టకండి. ఒకవేళ ఎవరైనా మిమ్మల్ని తిడితే మీరు ఉపవాసమున్న సంగతి వారితో చెప్పేయండి. ఆ సమయంలో మీరు నించొని ఉంటే (వెంటనే) కూర్చోండి. (ఇబ్నె ఖుజైమా-సహీహ్)[2]

**93 వ అంశం :** భావోద్రేకాలు అదుపులో ఉంటాయన్న నమ్మకమున్న వ్యక్తి భార్యను కౌగిలించుకోవటం లేదా ముద్దు పెట్టుకోవటం చేయవచ్చు.

عَنْ عَائِشَةَ رَضِيَ اللهُ عَنْهَا قَالَتْ : كَانَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يُقَبِّلُ وَيُبَاشِرُ وَهُوَ صَائِمٌ وَكَانَ أَمْلَكَكُمْ لِإِرْبِهِ. رواه البخاري[3]

హజ్రత్ ఆయిషా (రజి.అన్హా) కథనం : దైవప్రవక్త (సల్లం) ఉపవాస స్థితిలో (భార్యను) ముద్దుపెట్టుకునేవారు, కౌగిలించుకునేవారు. అయితే ఆయన అందరి కన్నా ఎక్కువగా భావోద్రేకాల్ని అదుపులో ఉంచుకునే మనిషి. (బుఖారీ)[3]

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَجُلًا سَأَلَ النَّبِيَّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنِ الْمُبَاشَرَةِ لِلصَّائِمِ فَرَخَّصَ لَهُ، وَأَتَاهُ آخَرُ فَنَهَاهُ فَإِذَا الَّذِي رَخَّصَ لَهُ شَيْخٌ وَإِذَا الَّذِي نَهَاهُ شَابٌّ . رواه ابوداود[1]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ఒక వ్యక్తి దైవప్రవక్త (సల్లం) దగ్గరికి వచ్చి "నేను ఉపవాస స్థితిలో భార్యను కౌగిలించుకోగలనా?" అని అడిగాడు. దైవప్రవక్త (సల్లం) అతనికి ఆ విషయంలో అనుమతినిచ్చారు. తర్వాత ఇంకో వ్యక్తి వచ్చి అదే ప్రశ్న వేశాడు. కాని ఆయన అతన్ని అలా చేయవద్దని వారించారు.

---

1) డా. ముహమ్మద్ ముస్తఫా అజమీగారి 'ఇబ్నెఖుజైమా' గ్రంథం మూడో సంపుటి 1996వ హదీసు
2) డా. ముహమ్మద్ ముస్తఫా అజమీ గారి ఇబ్నె ఖుజైమా గ్రంథం మూడో సంపుటి 1994వ హదీసు
3) జుబైదీ గారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 939వ హదీసు

https://teluguislam.net



అబూదావూద్ (రజి) ఇలా అంటున్నారు: అసలు విషయం ఏమిటంటే దైవప్రవక్త (సల్లం) అనుమతి ప్రసాదించిన వ్యక్తి ముసలివాడు. ఆ తర్వాత వచ్చిన వ్యక్తి యువకుడు.

*(అబూదావూద్)*[1]

**94వ అంశం:** ఉపవాస స్థితిలో గొంతులోకి దిగే విధంగా ముక్కులోకి నీళ్లు ఎక్కించకూడదు.

**عَنْ لَقِيطِ بْنِ صَبْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قُلْتُ: يَا رَسُولَ اللهِ! أَخْبِرْنِي عَنِ الْوُضُوءِ؟ قَالَ: (أَسْبِغِ الْوُضُوءَ وَخَلِّلْ بَيْنَ الْأَصَابِعِ وَبَالِغْ فِي الْاِسْتِنْشَاقِ إِلَّا أَنْ تَكُونَ صَائِمًا)** رواه أبوداؤد والترمذي[2] (صحيح)

హజ్రత్ లఖీత్ బిన్ సబురా (రజి) కథనం : నేనొకసారి దైవప్రవక్త (సల్లం)ను "నాకు వుజూ గురించి తెలియజేయ"మని అడిగాను. అందుకాయన "బాగా వుజూ చెయ్యి, వ్రేళ్ల మధ్య ఖిలాల్ చెయ్యి. ముక్కులోకి నీళ్లు, బాగా ఎక్కించు. ఒకవేళ ఉపవాసం ఉంటే మాత్రం అలా ఎక్కించవద్దు" అని ఉపదేశించారు.

*(అబూదావూద్,తిర్మిజీ-సహీహ్)*[2]

---

*1) సహీహ్ సుననె అబూదావూద్ - రెండో సంపుటి 2090వ హదీసు*

*2) సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 631వ హదీసు*